## రంగాతో అంబటికి పోలికా?

7వ పేజీ తరువాయి ..

రంగా పేరు పలకడానికి కూడా అర్హత లేని వ్యక్తిని ఆయనతో సరిపోల్చడం ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. కాపులపై దాడులు అంటూ కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ కావాలనే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వంగవీటి రంగా, ముద్రగడ వంటి అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడటం సరికాదని స్పష్టం చేశారు. హింస, దాడులు వైసీపీ పాలనకు గుర్తులుగా మారాయని విమర్శించారు. తిరుపతి లడ్డూ విషయంలో నిజాలు వెలుగులోకి రావడంతో వాటిని ఎదుర్కోలేక కులాల ప్రస్తావన తెరపైకి తెస్తున్నారని అన్నారు. గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు భయం, అసహనంతో చేసిన ఆరోపణలేనని పేర్కొంటూ, వైసీపీ తన రాజకీయ పంథాను మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## గాజువాక అభివృద్ధిపై 'పల్లా' స్పెషల్ ఫోకస్!

7వ పేజీ తరువాయి ..

పరిశీలించడమే కాకుండా, స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని చోట్ల డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల నిర్వహణపై వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించారు.

### అధికారులకు డెడ్ లైన్....

పర్యటనలో ఎమ్మెల్యే వెంట ఉన్న అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. "సమస్య ఏదైనా సరే.. పరిష్కారం త్వరగా ఉండాలి. ప్రజల ఇబ్బందులను గమనిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి" అని పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ పర్యటనలో స్థానిక కార్పొరేటర్లు, జీవీఎంసీ మరియు వీఎంఆర్‌డీఏ అధికారులు పాల్గొన్నారు.

## ఏఎస్‌సి అర్జున్ ఏఐ శక్తితో నేరస్తులను గుర్తింపు

7వ పేజీ తరువాయి ..

వి. కీర్తి రెడ్డికి సమాచారం అందించారు. అప్రమత్తంగా వ్యవహరించిన బృందం సమన్వయంతో తనిఖీ నిర్వహించి, అలవాటు పడిన నిందితుడు బాల (39 సంవత్సరాలు) అతని సహచరుడు జి.భాగారావు ను విజయవంతంగా పట్టుకుంది. ఇద్దరు ప్రయాణ టికెట్లను చూపించకపోవడంతో తదుపరి చర్య కోసం విశాఖపట్నంలోని ఆర్పీఎఫ్ పోస్ట్‌కు తరలించారు. వారి తల్లిదండ్రుల వివరాలతోపాటు ధృవీకరణలో ఇద్దరూ రాయగడ పోలీస్ స్టేషన్‌లో విస్తృతమైన నేర చరిత్రలు నమోదు చేయబడిన కఠినమైన అలవాటు పడిన నేరస్తులని, అనేక సంవత్సరాలుగా దొంగతనం, దోపిడీ, దోపిడీ, దాడి ఆయుధ సంబంధిత కేసులు వంటి బహుళ తీవ్రమైన నేరాలకు పాల్పడినట్లు తేలింది. అరెస్టును వెంటనే జీఆర్పీ విశాఖపట్నంకు సమాచారం అందించబడింది ఆర్పీఎఫ్, జీఆర్పీ ఉభయ బృందాలు మరింత ఉమ్మడి విచారణను నిర్వహించాయి. వివరణాత్మక విచారణ తర్వాత, అనుమానితులు చెల్లుబాటు సరైన టికెట్లు కూడా లేకుండా స్టేషన్ ప్రాంతంలోకి ప్రవేశించారని రైల్ రోబోకాప్ "అర్జున్" ముఖ గుర్తింపు వ్యవస్థ ద్వారా ప్రారంభ దశలోనే గుర్తించబడ్డారని నిర్ధారించారు. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా మాట్లాడుతూ, విశాఖపట్నం స్టేషన్‌లో రైల్ రోబోకాప్ "ఏ ఎస్ సి అర్జున్" ద్వారా రద్దీగా ఉండే ప్రజా ప్రాంతంలో అలవాటు పడిన నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో ఈ సంఘటన విజయవంతమైందని అన్నారు. రైల్వే భద్రతను పెంచడంలో, నేరాలను ముందస్తుగా నిరోధించడంలో ఆధారిత నిఘా ముఖ గుర్తింపు సాంకేతికత యొక్క ప్రభావాన్ని ఈ విజయం స్పష్టంగా ప్రదర్శిస్తుందని, తద్వారా ప్రయాణీకులకు సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారిస్తుందని ఆయన అన్నారు.

## ఎన్ఏడి పై ఓవర్ ఆర్వోబి పనులను పరిశీలన

7వ పేజీ తరువాయి ..

కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో స్పష్టమైన ప్రణాళిక, కాలపరిమితి, పారదర్శకత ఉండాలని తెలిపారు. ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా అధికారుల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని సూచించారు. కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజనీర్ ఎస్‌వీఎస్ఎన్ రాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే పనులు వేగవంతం చేయాలి..

విశాఖపట్నం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

డిఆర్ఎం కార్యాలయంలో జరిగిన డిఆర్‌యుసిసి సమావేశంలో పలు అంశాలను సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రస్తావనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఎంతో పేరు ప్రఖ్యాతలుగాంచిన శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి దేవాలయానికి రైల్వే స్థలం కేటాయించాలని రైల్వే స్టేషన్ నుంచి చిలకపేట వరకు కాంపౌండ్ వాల్ నిర్మించి గ్రీనరీ ఏర్పాటు చేయాలని జ్ఞానాపురం రైల్వే స్టేషన్ వెనక గేటు దగ్గర ఫుట్ బాత్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని తగినంత భద్రత కల్పన, ఫుట్ పాత్ నిర్మాణం చేపట్టాలని రైల్వే జోన్ పనులు వేగవంతం చేయాలని విశాఖపట్నం ప్రయాణించే రైళ్లు లో విశాఖ ప్రజలకు రిజర్వేషన్ కోట పెంచాలని జ్ఞానాపురం అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వద్ద కాంపౌండ్ వాల్ లేకపోవడం వలన అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలని సౌత్ నియోజకవర్గంలో పొల్యూషన్ నుంచి నివారణకు విశాఖపట్నం నుండి రేకులు పెంచి తొందరగా ఏ రోజుకు ఆరోజు కార్గోను క్లియర్ చేయవలెనని పోర్ట్ ఏరియా (జ్ఞానపురం , అంబేద్కర్ విగ్రహం వద్ద ) అధిక సంఖ్యలో శానిటరీ సిబ్బంది ఏర్పాటు చేయాలని విశాఖ రైల్వే కళ్యాణ మండపం ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## పంజాబ్ నేషనల్ బ్యాంక్ రెండు నూతన బ్రాంచులు ప్రారంభం

విశాఖపట్నం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

పంజాబ్ నేషనల్ బ్యాంక్ వినియోగదారుల సౌకర్యార్థం రెండు నూతన బ్రాంచ్‌లు ప్రారంభించారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్బి), విశాఖపట్నం సర్కిల్ పరిధిలోని సీతమ్మధార, ఎండాడ ప్రాంతాల్లో రెండు నూతన బ్రాంచ్లను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ మేనేజర్ వందనా పాండే ముఖ్యఅతిధిగా పాల్గొని బ్రాంచ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్ ఇతర బ్యాంకు అధికారులు సిబ్బంది హాజరయ్యారు. సీతమ్మధార బ్రాంచ్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ విశాఖపట్నం సర్కిల్లో 68వ బ్రాంచ్గా, ఎండాడ బ్రాంచ్ 69వ బ్రాంచ్గా ప్రారంభమైంది. విశాఖపట్నం సర్కిల్ పశ్చిమగోదావరి నుండి శ్రీకాకుళం వరకు అన్ని జిల్లా కేంద్రాలను కవర్ చేస్తూ గ్రామీణ, నగర ప్రాంతాల్లో విస్తృత సేవలను అందిస్తోంది. జోనల్ మేనేజర్ వందనా పాండే మాట్లాడుతూ, ప్రతి పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్లో రిటైల్, అగ్రి, ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) సంబంధిత అన్ని బ్యాంకింగ్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బ్యాంక్ ఉత్పత్తులన్నీ డిజిటలైజ్ చేయబడి, పీఎన్బీ అధికార వెబ్సైట్ ద్వారా డిజిటల్ ప్లాట్ఫారమ్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న 132వ స్థాపన దినోత్సవం (ఏప్రిల్ 12, 2026) నాటికి డిజిటల్ లెండింగ్లో రూ.1 లక్ష కోట్ల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంక్ కృషి చేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్కు విజయవాడ, విశాఖపట్నం అనే రెండు సర్కిళ్ళు ఉన్నాయని ఆమె వివరించారు. నూతన ప్రభుత్వ పాలనలో అమరావతి, విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలుగా ఎదుగుతున్నాయని, ఈ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణకు పీఎన్బీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని అన్నారు. సర్కిల్ హెడ్ ఆనందకుమార్ నాయకత్వంలో విశాఖ పట్నం సర్కిల్ జోన్ స్థాయిలో అగ్రస్థానంలో, దేశవ్యాప్తంగా రెండో స్థానంలో నిలుస్తూ విశేష ప్రగతి సాధిస్తోం దని బ్యాంక్ అధికారులు తెలిపారు. నూతన బ్రాంచ్ల ద్వారా స్థానిక ప్రజలకు మరింత సమర్థవంతమైన, ఆధునిక బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ముందుకు సాగుతుందని వారు పేర్కొన్నారు. సీతమ్మధార బ్రాంచ్ మేనేజర్ కాశీ విశ్వనాధం ఎండాడ బ్రాంచ్ మేనేజర్ ధర్మేందసూరె పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో..

విశాఖపట్నం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం న్యూఢిల్లీలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు గారు తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. పౌర విమానయాన శాఖ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ప్రధానంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కిన ప్రాధాన్యత, వివిధ రంగాలకు కేటాయించిన నిధులు మరియు కేంద్రం నుంచి అందనున్న ప్రోత్సాహకాలపై వీరు అభిప్రాయాలను పంచుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఏ విధంగా దోహదపడుతుందనే అంశంతో పాటు, పౌర విమానయాన రంగంలో రాష్ట్రానికి చేకూరే లబ్ధిని గురించి చర్చించారు.

## నేడు 'గ్రేటర్' బడ్జెట్

డిపాజిట్లు అడ్వాన్సుల ద్వారా రూ.382.79 కోట్లతో కలిపి మొత్తంగా రూ.3814.41 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. పబ్లిక్ వర్క్స్ ఇంజనీరింగ్ విభాగానికి రూ.1018.18 కోట్లు ఖర్చు అవుతుందని, పారిశుద్ధ్య నిర్వహణ పాటు పట్టణ ఆరోగ్యానికి రూ.544.94 కోట్లు, నీటీ సరఫరాకు రూ.260.08 కోట్లు, సాధారణ పరిపాలన విభాగాలకు రూ.375.82 కోట్లు, వీధి దీపాలకు రూ.12.91 కోట్లు , వివిధ ప్రాజెక్టులకు రూ.67.35 కోట్లు , యు సి డి కి రూ.16.43 కోట్లు, టౌన్ ప్లానింగ్ కు 23.93 కోట్లు, విద్యకు రూ.2.25 కోట్లు, పార్కులు , లీజర్స్ , సెమీట్రీల కు 36.14 కోట్లు ద్వారా మొత్తం 4047.12 కోట్లు ఖర్చు అవుతుందని ఈ బడ్జెట్ రూపకల్పనలో సిద్ధం చేశారు.

### ఇప్పటికే 'స్థాయీ' ఆమోదం

జీవీఎంసీ బడ్జెట్ ను ఇప్పటికే స్థాయి సంఘం ఆమోదం లభించడంతో కౌన్సిల్ ఆమోదానికి నేడు మేయర్ కౌన్సిల్లో బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే ఈ బడ్జెట్ పై విపక్షాలు మండిపడ్డాయి. విశాఖ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని, జీవీఎంసీ లో వస్తున్న ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో ఇతర అవసరాలకు వాడుకొని అంకెల గారడీతో మహా బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారనీ ఇది విశాఖ ప్రజలను మోసం చేయడమేనని విపక్షాల కార్పొరేటర్లు అభిప్రాయపడ్డారు.

## కూటమి నేతల ఆగడాలపై పోలీసులకు ఫిర్యాదు

గాజువాక, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులే లక్ష్యంగా దాడులు చేయడం, ప్రజల మనోభావాలను దెబ్బతీయడం పరిపాటిగా మారిందని గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి న్యూపోర్టు పోలీస్ స్టేషన్ కు చేరుకుని, సిఐ కామేశ్వర రావుకు ఫిర్యాదు అందజేశారు.

### శాంతిభద్రతలు క్షీణించాయి..

ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కూటమి నేతలు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. హిందువుల మనోభావాలను కించపరిచేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడమే కాకుండా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి వంటి నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఫ్లెక్సీలు పెట్టడం దారుణమన్నారు.

### భౌతిక దాడులపై ఆగ్రహం..

వైయస్ఆర్ సీపీ నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని, బ్రహ్మనాయుడు వంటి వారిపై భౌతిక దాడులకు పాల్పడటం, ఆస్తులను ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు. శాంతిభద్రతలను గాలికొదిలేసి కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ గుడివాడ అనూష, మొహమ్మద్ ఇమ్రాన్, ఉరుకూటి చందు, నాయకులు గుడివాడ లతీష్, మర్దపూడి పరదేశి,పల్లా చిన్నతల్లి, మడిష అప్పలరాజు, అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, కొయ్య భారతి, రోజారాణి,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్కాపురంలో భారీగా రేషన్ బియ్యం పట్టివేత

### -కార్డన్ సెర్చ్‌లో దొరికిన 10 క్వింటాళ్ల అక్రమ నిల్వలు



గాజువాక, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

పేదల బియ్యం పక్కదారి పడుతున్న వైనాన్ని మల్కాపురం పోలీసులు మరోసారి బట్టబయలు చేశారు. మంగళవారం మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూజీ కాలనీ, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో పోలీసులు మెరుపు తనిఖీలు (కార్డన్ సెర్చ్) నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు 1000 కిలోల పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మల్కాపురం సిఐ గొలగాని అప్పారావు తెలిపిన వివరాలు ప్రకారం.. మల్కాపురం ఎస్.హెచ్.ఓ నేతృత్వంలో సిబ్బంది బాపూజీ కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తుండగా ఒక ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీనిపై వెంటనే స్పందించిన పోలీసులు సదరు ఇంటిపై దాడి చేశారు. ఈ తనిఖీల్లో సుమారు 40 కిలోల బరువున్న 25 బియ్యం బస్తాలు లభ్యమయ్యాయి. మొత్తం టన్ను (1000 కిలోలు) బరువున్న ఈ బియ్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచినట్లు పోలీసులు గుర్తించి, వాటిని సీజ్ చేశారు. ప్రభుత్వం నిరుపేదల కోసం పంపిణీ చేసే బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి, అధిక ధరకు విక్రయించేందుకు నిల్వ ఉంచినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ అక్రమ నిల్వలకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ఈ సందర్భంగా మల్కాపురం సిఐ గొలగానిఅప్పారావు హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎస్ ఐ అప్పలనాయుడు,కాన్స్టేబుల్ మురళి పాల్గొన్నారు.

## రాజకీయాలకు తావులేని

### సేవాతత్పరులు ఎం.వి.ఆర్ -నేడు అంగరంగ వైభవంగా

### అనకాపల్లిలో జన్మదిన వేడుకలు



అనకాపల్లి, పిబ్రవరి 3; ( ప్రభాత వార్త)

ప్రముఖ పారిశ్రామిక వేత్త, ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు ( ఎం. వి ఆర్) గడచిన దశాబ్ద కాలంగా నిరంతరం వివిధ సేవా కార్యక్రమాలతో తన ఉదారతను చాటుకుంటున్నారు. విద్య, వైద్యం, ఆధ్యాత్మికం, ఇతర విబిన్నవార్గాలకు చెందిన నిరుపేదలకు అర్ధిక బరోసా కల్పిస్తూ సేవాతత్పరతలో తనకంటూ ఒక ప్రత్యేక ఒరవడి చాటు కుంటున్నారు. ఎం వి ఆర్ జన్మదిన వేడుకలను ఆయన అబిమానులు బుధవారం ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎం వి ఆర్ అనకాపల్లి వాసి అయినప్పటికి విశాఖ ఉమ్మడి జిల్లాల కు చెందిన ఏప్రాంతం వారైనా సహాయం ఆడిగిందే తడువుగా ఇట్టే స్పందిస్తూ తన సేవాతత్పరతును చాటుకుంటున్నారు.మారుమూల గ్రామీణులకు తీర్ధయాత్రలకు ఉచిత బస్సు వసతి కల్పిస్తూ వినూత్నవరవడి లో ఆధ్యాత్మిక సేవలను అందిస్తున్న ఘనతను చాటుకుంటున్నారు. ఎం వి ఆర్ అందించిన ఆర్ధిక తోడ్పాటుతో



అనకాపల్లి జిల్లాలో పెద్ద సంఖ్యలో శిధిలమైన దేవాలయాల పునర్ నిర్మాణానికి నోచుకున్నాయి. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు సమకూర్చడం, పేదలకు అన్నదానం, ప్రబుత్వపాఠశాలలో వసతుల మెరుగు, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల సదుపాయాల కల్పన కు పెద్దమొత్తంలో స్వంత నిదులు ఖర్చు చేశారు. అయ్యప్ప అంబలం పూజా కార్యక్రమాలు తోపాటు సుమారు 50 వేల మందితో అనకాపల్లి లో ఎం వి ఆర్. నిర్వహించిన వెంకటేశ్వరకళ్యాణానికి పలువురు ప్రముఖ ఆద్యాత్మిక గురువులు విచ్చేశారు. గత ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనాలని లివింగ్ రాజకీయ పార్టీల నుండి అందిన ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించారు. ప్రత్యేక్ష రాజకీయాల్లో పాల్గొనాలని అబిమానులు నుండి చాలా కాలంగా నెలకొన్న వత్తిడి మరింత పెరుగుతోంది. వచ్చే ఉగాది తరువాత ప్రముఖ రాజకీయపార్టీ కండువా తప్పుకోవడం ఖామనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఎం వి ఆర్ వీరాబిమాని అవ్వ స్పష్టం చేశారు.

## టీడీపీ లీగల్ సెల్ విస్తృత స్థాయి సమావేశం



విశాఖపట్నం, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

విశాఖపట్నం పార్లమెంట్ టీడీపీ లీగల్ సెల్ విస్తృత స్థాయి సమావేశం విశాఖపట్నం జిల్లా టీడీపీ కార్యాలయంలో లీగల్ సెల్ విస్తృత స్థాయి సమావేశం పార్లమెంట్ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ సమక్షంలో జరిగినది. ఈ సమావేశంలో టీడీపీ బలపరచిన డాక్టర్ నర్రా వెంకట రమణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ నర్రా వెంకట రమణ నెం.136 కి మొదట ప్రాధాన్యత ఓటు వేయాలని తీర్మానించారు.

## విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



### జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రేమ్ కుమార్

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎన్ ప్రేమ్ కుమార్ అన్నారు. చిన్న గదిలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బక్కన్నపాలెంను మంగళవారం డీఈవో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం ఎలా ఉందో స్వయంగా తిని పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థులు పాఠశాలలో మౌలికల వసతులు అభివృద్ధిపై చర్చించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య పరీక్షలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం క్వీన్ మేరీ బాలికల పాఠశాల పాత పోస్ట్ ఆఫీస్ దరి నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉచిత కంటి అద్దముల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆ స్కూల్ లో 87 మంది విద్యార్థులు కి కళ్ళద్దాలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వర రావు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ వీ మీనాక్షి,39 వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ సాదిక్, ఎం ఇ వో పుష్యరాగం, హెడ్ మాస్టర్ జోగేంద్రనాథ్, హెల్త్ ఎడ్యుకేటర్ బేగం,ఆప్తాల్మిక్ ఆఫీసర్ లు ఉమా శ్రీనివాస్, సురేష్, అనిత తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఎఫ్ఆర్‌కు బీచ్ రోడ్డును ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి :జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ) కు దేశ విదేశాల నుండి ఎంతోమంది అతిధులు వస్తారని అందుకు విశాఖ బీచ్ రోడ్డును ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఫిబ్రవరి 15వ తేదీ నుండి జరుగనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొరకు జీవీఎంసీ పనులపై ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాలను జీవీఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ ముందుగా ఆర్కే బీచ్ వద్ద ఒక పొర వేసిన బీటీ రోడ్డును పరిశీలించారు. బీచ్ రోడ్డులో, బీచ్ లో వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కార్మికులతో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని, బీచ్ క్లీనింగ్ మిషన్ల సహాయంతో ఇసుకలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని , రాత్రి పారిశుద్ధ్య పనులపై నిత్య పర్యవేక్షణ జరపాలని ప్రజా ఆరోగ్య అధికారులను ఆదేశించారు. విద్యుత్ దీపాలు, సోలార్ లైటింగ్ అన్ని పూర్తిస్థాయిలో వెలిగేలా నిరంతర పర్యవేక్షణ జరుపుతూ తగిన చర్యలు చేపట్టాలని, ఫుట్ పాతులను మరమ్మతులు చేపట్టి పెయింటింగ్ పనులు, రోడ్డు మార్కింగ్ లు పూర్తి చేయాలన్నారు.

## తాయత్తు చేతిలో పెట్టి గిరిజన మహిళ...

7వ పేజీ తరువాయి ..

ఎక్కింది. మార్గమధ్యంలో బైక్ ఆపినీ కుటుంబం కష్టాల్లో ఉందని పూజలు చేస్తామని చెప్పిచేతులో తాయత్తు, ఒక రాగి రేకును పెట్టి దిష్టి తీస్తామని చెప్పి బంగారు వస్తువులు తీసుకొని అక్కడ నుండి పరారయ్యారు. ఇలాంటి సమస్యలపై వెంటనే పోలీసులు దృష్టి కి తేవాలని ఎస్.ఐ చినబాబు అన్నారు. గ్రామాల్లో అవగాహన సదస్సులను పెడతామన్నారు.

## ఉక్కు జీతాల్లో 'కోత'.. 12న సమ్మె!

గాజువాక,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త




విశాఖ స్టీల్ ప్లాంట్‌లో వరసగా మూడో నెల ఉత్పత్తి ఆధారిత వేతనాలు చెల్లించడంపై కార్మికులు భగ్గుమంటున్నారు. కేవలం 9,200 మంది సిబ్బందితో పని చేయిం చుకుంటూ, సాంకేతిక సమస్యల సాకుతో జీతాలు తగ్గిం చడం అన్యాయమని సీఐటీయూ నేత అయోధ్య రామ్ మండి పడ్డారు. యాజమాన్యం తీరుకు నిరసనగా ఈ నెల 12న సమ్మె చేపట్టనున్నట్లు ప్రకటించారు.

వార్త CLASSIFIEDS వార్త

CHANGE OF NAME

★ నేను సామోజు లీల సాయి శ్రీనివాస్ (Samoju Leela Sai Srinivas), తండ్రి: సామోజు బ్రహ్మజీ, జననం: 21-12-1997, నివాసం: డోర్ నెం. 32-12-331/102, ఫ్లాట్ నెం. 514, ఎం.కే. గ్రాండ్, షీలా నగర్, విశాఖపట్నం – 530012. నా పేరు ఆధార్, పాన్ కార్డులు మరియు ఇతర రికార్డుల్లో "సామోజు లీల సాయి శ్రీనివాస్" (Samoju Leela Sai Srinivas) గా, అలాగే విద్యా, ఉద్యోగ మరియు ఇతర చట్టబద్ధ పత్రాల్లో "సాయి శ్రీనివాస్ ఎస్ ఎల్" (Sai Srinivas S L) గా నమోదు అయి ఉంది. ఇకపై అన్ని అధికారిక మరియు ఇతర ప్రయోజనాల కొరకు నేను "సాయి శ్రీనివాస్ సామోజు" (SAI SRINIVAS SAMOJU) అనే పేరును స్వీకరించినట్లు ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను. పై పేర్కొన్న అన్ని పేర్లు ఒకే వ్యక్తిని (నన్ను) సూచిస్తున్నవి. అఫిడవిట్ ది.22-01-2026 నోటరీ జి.జే.ఆర్. అజయ్ కుమార్, విశాఖపట్నం.
(Ro.No.41376)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

यूनियन बैंक యూనియన్ బ్యాంక్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యలమంచిలి (06501) బ్రాంచ్
మెయిన్ రోడ్డు, యలమంచిలి, అనకాపల్లి జిల్లా, ఆం.ప్ర-531005.
ఫోన్ : 08931-231042. ఇ-మెయిల్ : ubin0806501@unionbankofindia.bank.in

APPENDIX IV స్వాధీనత ప్రకటన [రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం.54/2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యలమంచిలి (06501)** బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **10.11.2025 తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు** మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.42,55,701.42 (అక్షరాల నలభై రెండు లక్షల యాభై ఐదు వేల ఏడు వందల ఒక్క రూపాయలు మరియు నలభై రెండు పైసలు మాత్రమే)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు : 1) శ్రీ కట్టుమూరి సురేష్,** S/o. **కట్టుమూరి అర్జునుడు,** డోర్ నెం 1-76, హై స్కూల్ వెనుక, దిమిలి పోస్ట్, దిమిలి గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి, ఆం.ప్ర-531061. **2) శ్రీమతి కట్టుమూరి శిరీష,** W/o. **కట్టుమూరి సురేష్,** డోర్ నెం 1-76, హై స్కూల్ వెనుక, దిమిలి పోస్ట్, దిమిలి గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి, ఆం.ప్ర-531061. **హామీదారు : శ్రీ ధనమంతరావు గంగాధరావు,** S/o. డి సత్యనారాయణ, హెచ్.నెం. 1-7, కర్నాల వీధి, కట్టబోలు, దిమిలి గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి, ఆం.ప్ర-531061 వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు & హామీదారులు సదరు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **20 జనవరి 2026 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు, హామీదారులు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఏట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించవలిసిన బకాయి **తేది.20.01.2026 నాటికి రూ.43,32,793.07/- (అక్షరాల నలభై మూడు లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల తొంభై మూడు రూపాయల ఏడు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు మరియు హామీదారు'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**ప్రైమరీ సెక్యూరిటీ :** అనకాపల్లి జిల్లా, యలమంచిలి యస్ఆర్ఓ, రాంబిల్లి మండలం, దిమిలి గ్రామం & పంచాయితీ, రాజీవ్‌వీధి పడమర వైపు, సర్వే నెం.214/2 లో 205.33 చ॥గ॥లో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ (జిఎఫ్+ఎఫ్+యస్ఎఫ్). **హద్దులు: తూర్పు:** నాగిరెడ్డి మోజేష్ యొక్క స్థలం, **దక్షిణం:** సిగిరెడ్డి కృష్ణ యొక్క స్థలం, **పడమర:** దబ్బిరి సుబ్రహ్మణ్యం యొక్క ఆస్తి, **ఉత్తరం:** పంచాయతీ రోడ్డు.

తేది : 20.01.2026
ప్రదేశం : యలమంచిలి
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
NAD కొత్త రోడ్ బ్రాంచ్
డోర్ నెం.58-1-348, బుచ్చిరాజుపాలెం మెయిన్ రోడ్డు, NAD జంక్షన్, విశాఖపట్నం-530009, ఆం.ప్ర. ఫోన్ : 0891-2549168, 2549169, ఇ-మెయిల్ : nadvis@bankofbaroda.com

**ఋణగ్రహీత కొరకు డిమాండ్ నోటీసు**
(సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (2) క్రింద)

**ఋణగ్రహీత :** శ్రీ కంద రమేష్ నాయుడు, డోర్ నెం.58-18-3/24, ఫ్లాట్ నెం.సి-4, రెండవ అంతస్తు (నార్త్-ఈస్ట్ కార్నర్), రామ్ రెసిడెన్సీ, NAD క్రాస్ రోడ్, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం.

**విషయము: మా NAD కొత్త రోడ్డు బ్రాంచ్, విశాఖపట్నం నుండి పొందిన ఋణసౌకర్యాలు – అకౌంట్ నెం.36560600019674 శ్రీ కంద రమేష్ నాయుడు గారి పేరున కలదు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.09.01.2026** న మీకు తిరుగు రశీదులతో కూడిన డిమాండ్ నోటీసు మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మేము మీకు పంపిన రిజిష్టర్డ్ నోటీసు యొక్క ఎక్నాలెడ్జ్‌మెంట్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా అందజేయబడలేదు కావున, మేము ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.08.01.2026** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము **తేది.09.01.2026 నాటికి రూ.28,60,457/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల అరవై వేల నాలుగు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే)** ప్లస్ వర్తించని వడ్డీ **రూ.16,812.35/- (అక్షరాల పదహారు వేల ఎనిమిది వందల పన్నెండు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే)** ప్లస్ వసూలుకాని వడ్డీ **రూ.59,289/- (అక్షరాల యాభై తొమ్మిది వేల రెండు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** ప్లస్ చక్ర వడ్డీ **రూ.672/- (అక్షరాల ఆరు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) తేది.10.01.2026** నుండి వర్తించని వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు పేర్కొన్న విధంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు**

**ఋణానికి హామీగా ఉన్న శ్రీ కంద రమేష్ నాయుడు గారు ఈ క్రింది ఆస్తిని తనఖా ఉంచారు :** గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, బుచ్చిరాజుపాలెం గ్రామం, నరసింహ నగర్, సర్వే నెం.11/6 నందు మొత్తం విస్తీర్ణం 470.66 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 36.16 చ॥గ॥లు స్థలం నందు రామ్ రెసిడెన్సీ యొక్క రెండవ అంతస్తులోని (నార్త్-ఈస్ట్ కార్నర్) ప్లింత్ ఏరియా 920 చ॥అ॥లుతో ఫ్లాట్ నెం.C-4 డోర్ నెం.58-18-3/24 తో కలదు. **మొత్తం ఆస్తి హద్దులు: తూర్పు:** డి. పెద బాపులు గారికి చెందిన పెట్రోల్ బంక్, **దక్షిణం:** సర్వే నెం.11/8A నందు భూమి, **పడమర:** 20 అ॥ల రోడ్డు, **ఉత్తరం:** 20 అ॥ల రోడ్డు. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.C-4 హద్దులు: తూర్పు:** డి. పెద బాపులు గారికి చెందిన పెట్రోల్ బంక్ వైపు ఉన్న ఖాళీ స్థలం, **దక్షిణం:** ఫ్లాట్ నెం.C-3, **పడమర:** కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నెం.C-1, **ఉత్తరం:** 20 అ॥ల రోడ్డు వైపు ఉన్న ఖాళీ స్థలం.

తేది : 09.01.2026
స్థలం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

